కథ

ఇదో పరిష్కారం

'జనతా పార్కు' పేరు సార్ధకం చేసుకుంటూ నిరుద్యోగులు, పెద్దలు పిల్లలు, ఇరుకు ఇళ్ళలో గాలి ఆడక కాస్సేపు చల్ల గాలి పీల్చుకుందామని వచ్చిన వారితో నిండుగా కళకళలాడుతోంది.

గౌతమ్ రోజూలాగే చెట్టునీడన కూర్చుని చదువుకుంటున్నాడు. గౌతమ్ ఉద్యోగం చేస్తూనే బ్యాంక్ పరీక్షలకి ప్రిపేర్ అవుతున్నాడు.

''ఈరోజు మధ్యాహ్నం నుంచే ఎంతో చిరాగ్గా వుంది. ఎప్పుడెప్పుడు కాస్త ఎండ తగ్గుతుందా? ఇంట్లోంచి ఎప్పుడు బయట పడిపోదామా అన్పించింది'' తెల్సిన గొంతులా అన్పించి గౌతమ్ తలతిప్పి చూశాడు. ఎదురింటాయన... ఆయనతోపాటు తన ఇంటి ఓనర్, పక్కింటాయనా.

''అవును నాకూ అంతే. ఏంటో మన ఇల్లే ఇప్పుడు పరాయి ఇల్లులా అన్పిస్తోంది.'' తన ఇంటి ఓనర్ పరంధామయ్య గొంతు అది.

''ఈరోజు మా కోడలు ఏమందో తెల్సా..పనికి ఒక్కళ్ళూ లేరు ఇంట్లో. కంచాల దగ్గరికి మాత్రం పదిమంది పోగవుతారు'' రామకృష్ణయ్యగారి గొంతు జీరపోయింది చెప్తూంటే. ''పిల్లిమీద, ఎలుకమీద పెట్టి రోజులో నాలుగుసార్లు నోరు పారేసుకొందే మా కోడలికి నిద్రపట్టదు''

''మీకు మీ కష్టం, సుఖం చెప్పుకోవడానికి మీ భార్యలైనా ఉన్నారు. నాలా ఒక్కడినీ అరుగుమీద వాలు కుర్చీలో పడి ఉండాల్సిందే. ఇంటికి వాచ్‌మెన్‌లా..అలా ఉన్నా రోజు గడవడం లేదు'' ఆయన తన ఎదురింటి ఓనర్ జగన్నాథం గౌతమ్ బుక్ మూసి వాళ్ళ మాటలు వింటూ ఆలోచనలో పడ్డాడు.

వృద్ధాప్యం నిజంగా శాపమే. వాళ్ళే కాదు అందరి వృద్ధులలోనూ ఈ ఆవేదన ఉంటోంది. చిన్న వాళ్ళు తమని ఆదరించటం లేదని, గౌరవించటం లేదని ఎంతో దిగులు, ఆక్రోశం, కోపం. వాళ్ళ వైపు నుంచి వాళ్ళు ఆలోచిస్తున్నారు. కొడుకు కోడళ్ళ వైపు నుంచి ఎందుకు ఆలోచించరో? పూర్వం రోజుల్లో ఇలాంటి సమస్యలు వస్తాయనే 'వానప్రస్థం' అనే ఒక దశని ఏర్పరిచారేమో?

గౌతమ్ పరంధామయ్యగారి ఇంట్లో చేరినప్పటి నుంచీ ఆ మూడిళ్ళలో ఉండే సభ్యుల మాటలు అప్పుడప్పుడు వద్దన్నా వింటూనే ఉన్నాడు. పరంధామయ్యగారు, ఆయన భార్య పార్వతమ్మ ఇద్దరికీ బీపీ, షుగరూ.

''కాస్త కూరల్లో ఉప్పు తగ్గించు తల్లీ..మమ్మల్ని మంచమెక్కిస్తావా ఏంటి? మా కూరలు విడిగా తియ్యి..ఆయనకి షుగరు తగ్గటం లేదు. పులుసుల్లో బెల్లం అంత ముద్ద వెయ్యకు..''

పొద్దున్నే పార్వతమ్మ రోజూ చదివే దండకం ఇది. పోతే పక్కింట్లో రామకృష్ణయ్యగారికి బీపీ, ఆయన భార్య సీతకి షుగర్. వాళ్ళ కోడలు సౌమ్య ఉద్యోగానికి వెళ్తుంది కాబట్టి ఇంచుమించు వంట బాధ్యత భార్య సీతమ్మగారిదే. ''అదృష్టవంతురాలివి పార్వతమ్మా..కోడలు ఇంట్లో ఉంటుంది కాబట్టి..మీ ఇద్దరికీ పథ్యం, పానం చూసుకుంటోంది. మా కోడలు పిల్లల్ని సవరించుకుని టిఫెన్ చేసుకుని టింగురంగా అంటూ బయటపడ్తుంది. ఇంట్లో పనులన్నీ నా నెత్తినే..''

''ఏం అదృష్టంలే సీతమ్మా..మొన్న ఆదివారం కూరలో ఉల్లిపాయలు వేసింది. ఆదివారం మేం తినం అని తెల్సుగా..ఏమన్నా అంటే ... అంటుంది. ఆదివారం పిల్లలకి ... చేయకపోతే ఊర్కోరు అని సాగదీస్తుంది ... రోజులు మాకోసం చప్పిడి కూరలు ... విడిగా మసాలాల్లు వేసి ఒండుకుంటున్నారు ... ఒంట్లో బావుండదని ఆమాత్రం ... ఇన్నాళ్ళూ నేనే చేశానా? ఏది ఎక్కువైనా ... మూసుకు తింటున్నాం..''

''ఎంత పెద్దకొడుకైతే మాత్రం ఎప్పుడూ ... నెత్తినేనా..ఉంచుకోడానికి ఇంకా ఉన్నారు ... ఒక్కళ్ళూ పదిరోజులు తీసికెళ్ళరు అంటూ ... గుతుంది మా కోడలు'' సీతమ్మ వాపోయింది.

ఎన్నోసార్లు, పొద్దున్న పదకొండు, పది గంటల సమయంలో రెండిళ్ళ మధ్య గోడ దగ్గర ... శమై ఒకళ్ళ సాధకబాధకాలు ఒకళ్ళతో చెప్పుకుంటూ ఉంటారు. గౌతమ్ ఉన్న రూమ్ కిటికీ దగ్గరలోనే గోడ ఉండటంతో గౌతమ్‌కి ఇంట్లో ఉండే వాళ్ళ కబుర్లు వినిపిస్తూనే ఉంటాయి. వాళ్ళ మాటలే కాదు..సాయంత్రం వాళ్ళిద్దరూ ... వెళ్ళగానే కోడళ్ళు ఆ గోడ దగ్గరికి తయారవుతారు తమ గోడు చెప్పుకోవడానికి.

''నువ్వైనా కాస్సేపు బయటికిపోతావు సౌమ్యా..ఈ ముసలాళ్ళతో ప్రాణం విసిగిపోతోందనుకో. పొద్దుట్నించీ రాత్రి దాకా చాకిరీ..అయినా ఇందులో ఉప్పుఎక్కువ, పులుపు తక్కువ అంటూ వంకలు'' రాధ అక్కసు

''ఈ ముసలాళ్ళు ఉల్లిపాయ తినం, ... తినం అంటూ మా ప్రాణాలు తీస్తున్నారు. ... అత్తగారి చప్పిడి కూడు తినలేక విరక్తి పుడుతోందనుకో..'' సౌమ్య నిట్టూర్పులతో తన బాధ వెళ్ళబోసుకుంటోంది.

''బయటి నుంచి ఏ సమోసాలో..పకోడీలో తెచ్చుకున్నా తప్పే..ఇంట్లో చేస్తే..మేం తినంగా ఇంకో టిఫెన్ చేయకూడదా అనడం..''

''వెధవ ఇడ్లీలు పొద్దున్న రాత్రీ తినలేక ... తోంది''

''కొబ్బరి కొలెస్టరాల్ అంటూ ఆ పచ్చడి ...

రాదు''

''వంట చెయ్యడమే మర్చి తున్నాను. కాలేజీ అయ్యాక సరదాగా ఎన్ని ర ల వంటలు, కేక్స్ చేయటం, స్వీట్లు చేయడం ర్చుకున్నానో..పిల్లలకి ఒక్కటీ చేయడానికి లేదు ''

సెలవలు ఉన్న రోజుల్లో..గౌ మ్ పార్క్‌కి వెళ్ళకపోతే ఈ రకం సంభా ణలు వింటూనే ఉంటాడు.

''మా కోడలు 'అన్నం పె ట్టాను' అనేవరకూ అలా అరుగుమీద పేపర్ ట్టుకుని కాలక్షేపం చేయాల్సిందే..ఓకోరోజు పద కొండు..పన్నెండు..ఆవిడకి య వచ్చినప్పుడు పిలుస్తుంది''

ఎదురింటి జగన్నాధంగారి ప టలతో మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాడు గౌతమ్ ముగ్గురికీ సొంత ఇళ్ళు ఉన్నాయి. డబ్బుకి తక వ లేదు. అయినా ఇలాంటి సమస్యలు.

ఎక్కడుంది లోపం. పూర్వ లా ఆప్యాయతలు లేవు. ఆదరణలు లేవు అనుకు టారు. కానీ ఇదివరకులా అందరూ ఇంట్లోనే ఉ డటం లేదు. సగం మంది ఆడవాళ్ళు బయటికి వెళ్ళివచ్చి ఇంట్లో చిన్న చిన్న పన్లతో, చిన్న వ టతో సరిపుచ్చుకోవాలనుకుంటున్నారు. పిల్లల చ వులూ ఇదివరకటి లాగా లేవు. వాళ్ళ వెనుక ండి వాళ్ళతోపాటు ఇంచుమించు చదవాల్సి స్తోంది. చదివించి హోమ్‌వర్క్ చేయించాల్సి వస్తోంది. ఆహారపు అల వాట్లూ మారిపోయాయి. ఫాస్ట్‌ఫుడ్స్..ఇతర స్టేట్స్ స్పెషల్స్ అంటూ అందరూ ఎన్నో కొత్తరకాల వంటలు నేర్చుకుంటున్నారు. రోజూ పప్పు, కూర, పచ్చడి అనే పద్ధతి ఎప్పుడో పోయింది. వెరైటీ కోరుకుంటోంది జిహ్వ. వయసులో ఉన్న వాళ్ళకి ఈ చిరుతిళ్ళు సంతృప్తిని ఇస్తాయి. వాళ్ళ ఆరోగ్యంలో పెద్ద మార్పు రాదు.

''వెళ్ళు పోయేటప్పటికి మనకీ బీపీలు, షుగర్లూ పట్టుకుంటాయి. ఈ జన్మకింక నోట్లో కరక్కాయే'' రాధ, సౌమ్య వాపోవడం గుర్తువచ్చింది గౌతమ్‌కి.

ఈ సమస్యకి పరిష్కారం ఏమిటి? వృద్ధాశ్రమాలు కొన్ని ఎంతో బావుంటున్నా అందులో చేర్పించడం చిన్నవాళ్ళకి ఇష్టమయినా పెద్దవాళ్ళు ఒప్పుకుంటారో లేదో అన్న సందేహం. పెద్దవాళ్ళకి ''మేము అక్కడ ఉంటాం'' అనడానికి అవమానంగా ఫీలవడం..ఇలా లోలోపల తిట్టుకుంటూ, మనసు పాడుచేసుకుంటూ..అసంతృప్తితో జీవనయానం సాగించడం.

ఎం. నాగలక్ష్మి

''సరే..రేపు మళ్ళీ కలుద్దాం..చీకటి డింది..బయలుదేరుదామా?'' పరంధామయ్య గారు లేవడంతో మిగిలిన ఇద్దరూ కూడా ఆయన తోపాటే లేచారు.

''అంకుల్..ప్లీజ్ ఒక్క క్షణం'' గౌతమ్ చ క్కన వాళ్ళ ముందుకి వచ్చాడు.

''నువ్విక్కడే ఉన్నావేంటోయ్..ఇందాకట్నుం గమనించనే లేదు''

''నేను చెట్టు వెనుకవైపు ఉన్నాను. అందుకనే గమనించలేదు. నేను మీ మాటల్ని వింటూనే ఉన్నాను''

''ముసలాళ్ళం..ఏదో ఇలా కాసేపు కాలక్షేపం చేస్తాం లోకాభిరామాయణం చెప్పుకుంటూ

...గౌతమ్ తాను
... మీద చెప్పుకున్నవి
... అనుకుం...
"మీరు ముగ్గురూ ... చేసి పది నిము
షాలు కూర్చుంటే నేను ...తో కొంచెంసేపు
మాట్లాడాలనుకుంటున్నా..." గౌతమ్ అన
గానే ముగ్గురూ కూర్చు... వాళ్ళ ముఖాలు
కొత్త ...లు. 'ఇప్పుడింక ఈ కుర్రవెధ
వతో కూడా క్లాసు పీకిం...కోవాలి కాబోలు'
అన్నట్టు ఉన్నాయి వాళ్ళ ముఖాలు.

ఆ తర్వాత గౌతమ్ అ...గంట మాట్లాడినా
ముగ్గురూ అలా ఇంచుమించు నోళ్ళు తెరచు
కుని వింటూ ఉండిపోయారు.

"ఈ నిర్ణయం మీరు మీ పిల్లలకి చెప్తే
బావుంటుంది. మూడు నాలుగు నెలలు
చూడండి. లేకపోతే మళ్ళీ ఇప్పట్లాగే
ఉండచ్చు. పిల్లల దగ్గ... ఉన్నట్టుగానూ
ఉంటుంది. విడిగానూ ...న్నట్టు ఉంటుంది.
ఇలా భయపడుతూ ఒ...టపడి కబుర్లు
చెప్పుకోనవసరం లేదు. మీ ఆరోగ్యంతో
పాటు మీ కొడుకులు, కో...డళ్ళ ఆరోగ్యాలు బాగు
పడతాయి. వాళ్ళ సరద...లు, వాళ్ళ ఆనందానికి
మీరు అడ్డురానప్పుడే ...ళ్ళు మిమ్మల్ని గౌరవి
స్తారు."

గౌతమ్ సలహా ముగ్గు...రు పెద్దలకీ నచ్చింది.
గౌతమ్ వెళ్ళిపోయాక ...ఇంకో అరగంట
కూర్చుని అన్ని సాధకబా...ధకాలు చర్చిం
చుకున్నారు. ఆఖరికి అం...దరూ ఓ నిర్ణ
యానికి వచ్చి ఇంటి ...ప్పు దారి
పట్టారు.

★ ★ ★

రామకృష్ణయ్యగారి ఇం...
మూడు బెడ్‌రూమ్‌ల...
ఉన్న పోర్షన్ ఒకటి
లక్కీగా అదే నెల ఖా...
అయింది. అంతే రా...మకృ
ష్ణయ్య, పరంధామయ్య ...రి భార్య
లతో ఆలోచించి ఒప్పించా...రు. ముగ్గురూ
కొడుకులతో చెప్పి ర...మకృష్ణయ్యగారి
ఇంట్లోకి మారిపోయారు. జగన్నాథంగారు
పరంధామయ్యగారు. ఇం... అద్దె చెల్లిస్తారు
తమ వంతుది. వంట చే...యడానికి రెండు
పూటలా వచ్చే మనిషి కుదుర్చుకు
న్నారు. పాత పనిమనిషి ...బాగా ఉండనే
ఉంది. ఎవరికైనా బాగుం...డకపోతే హాస్పి
టల్‌కి వెళ్ళడానికి ...కళ్ళకొకళ్ళు
తోడుగా వెళ్తున్నారు. అ...వసరమైనప్పుడు
అవసరం అన్పిస్తే గౌతమ్ సాయం
తీసుకుంటున్నారు. సా...యంత్రం

కూరలకి, పొద్దున్న పాలకి, గుడి...
న్నారు. ఇటు వాకింగ్, అటు కాలక్షే...
అయిదుగురిలోనూ కొత్త ఉ...
వచ్చింది. వంట మనిషి వాళ్ళకి ...
నట్టు వండుతోంది. మనుమలు ...
సాయంత్రం కాలక్షేపానికి వస్తూనే ఉ...
కోడళ్ళు, కొడుకులు ఇదివరకటి ...
శ్రద్ధగా పొద్దున్నా, సాయంత్రం వచ్చి ...
రించి "ఏమైనా కావాలా?" అని అడు...
తున్నారు. ఆరోగ్యం గురించి విచారి...
న్నారు. డాక్టర్ దగ్గరికి వెళ్ళే డేట్ వ...
రిమైండ్ చేస్తున్నారు. ఇప్పుడు గోడ ...
అత్తల, కోడళ్ళ సమావేశాలు లేవు. ఒకళ్ళ
మీద ఒకళ్ళు చెప్పుకోవడం లేదు, సా...
కాలాలు వాళ్ళు వాళ్ళ షికార్లు, సిని...
అత్తగారు, మామగారు ఉన్నాక ...
కుదురుతుందా? అనుకుంటూ ...
చంపుకుని లోపల తిట్టుకుంటూ ...
హాయిగా ఫ్రెండ్స్ ఇళ్ళకి అటూ, ...
వెళ్ళిపోతున్నారు. ఎవరు వెళ్తున్నా ...
పెద్దవాళ్ళందరికీ చెప్పి వెళ్తున్నారు.
ఇప్పుడు వాళ్ళకి ముగ్గురు కొడు
కులు, కోడళ్ళు. రోజూ ...
ఒకళ్ళు వచ్చి క్షేమసమాచా...
కనుక్కుంటున్నారు. ...
రాలు అడిగి తెలుసుకుంటున్నారు.
తీర్థయాత్రలకి పంపిస్తున్నారు. ...
ళ్ళకి వాళ్ళ ఆరోగ్యం ఎంతో బాగుంటు
న్నట్టు అన్పిస్తోంది. హఠాత్తుగా
వయసు తగ్గినట్టు అన్పించి
హుషారుగా ఉంటున్నారు.
వాళ్ళకి కావలసినట్టు
భోజనం, మధ్యాహ్నం
నిద్ర, సాయంత్రం
గుడి, పార్కు, ...
ట్లోనే ఎప్పుడూ ...
ఈడు ఉన్న వాళ్ళ ...
పెనీ..జీవితం ...
వారికి ఆనందంగా ...
స్తోంది.

ఇంత చక్కటి ఆలోచన
తమకి పదేళ్ళుగా పక్క ...
ఇళ్ళల్లో ఉంటూ ఏనాడూ ఎందు...
తట్టలేదా అని ఆశ్చర్యపోతూ ఉంటారు.
గౌతమ్‌కి అయిదుగురు పెద్దవాళ్ళ ఆశీర్వ
చనాలే కాకుండా, మూడిళ్ళ జంటల
నుంచి కూడా ఆశీర్వచనం ఆప్యాయత
లభించాయి.

★

శిల్పా సంబరం

ఆ...ధ్య బాబీ డియోల్ 'నువ్వు ఇండియన్ షకీరావి' అని పొగిడిన దగ్గర్నుంచీ శిల్పాశెట్టి ఆనందం పట్టలేకపోతోందిట. తనని వరల్డ్ ఫ్యామస్ పాప్‌స్టార్‌తో పో...డంతో శిల్పా ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోతోంది. ఆ ఆనందంలో ఆమె దగ్గరకి వచ్చిన ప్రతి ఆఫర్‌ని ఎడాపెడా ఒప్పేసుకుంటోంది. ఆ సినిమాలో తనది చిన్న వేషమా, పెద్దదా, డాన్స్ నంబరా అని కూడా ఆలోచించడం లేదట. మరి ఇలా అయితే ఆమె కెరీర్ ఎంత వరకూ స్థిరంగా వుంటుందీ అని ముక్కున వేలేసుకుంటున్నారు సినీ...నాలు.